# హనుమకొండ అబ్బాయి..
# అమెరికా అమ్మాయితో వివాహం..

**ఆత్మకూరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామానికి చెందిన అబ్బాయి సతీష్ చంద్ర తో అమెరికా అమ్మాయికి వివాహం జరిగింది. ఆదివారం హనుమకొండ లోని ఏఆర్ఆర్ గార్డెన్స్ లో తాటిపర్తి దేవేందర్ రావు గారి కనిష్ట సోదరుడైన రఘునాథ రావు ఏకైక పుత్రుడు సతీష్ చంద్రతో అమెరికా అమ్మాయి జెస్సిక తో వివాహం జరిగింది. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు.. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ వధూవరులను ఆశీర్వదించారు. కాగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 17,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8




# తెలంగాణ కోసం రూ.10 లక్షల కోట్లు ఖర్చు



## టీచర్ ఎమ్మెల్సీ ప్రచారంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి.**

వరంగల్ – నల్గొండ – ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఉపాధ్యాయుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏం చేసిందో సవివరంగా రాయాలని మీడియా ప్రతినిధులను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రశ్నలు అడగడంతోపాటు వాటి వివరణ, నిజ నిజాలను కూడా రాస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ. 1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

# తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు

## – మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి.**

వరంగల్ – నల్గొండ – ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఉపాధ్యాయుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏం చేసిందో సవివరంగా రాయాలని మీడియా ప్రతినిధులను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రశ్నలు అడగడంతోపాటు వాటి వివరణ, నిజ నిజాలను కూడా రాస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ. 1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

**2018లో బీఆర్ఎస్ చంకలు గుద్దుకున్నారు..**

ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం హనుమకొండలో విలేఖరుల సమావేశం లో ప్రసంగించి తెలంగాణకు ఏం చేశారనే వారి నోళ్లను ఆధారాలతో సహా నిరూపించి మూయిం చారు. ప్రాగా టూల్స్, ఐడీపీఎల్, హెచ్ ఎంటీ, ఆల్విన్ లాంటి అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా? నష్టమా? అనే సర్వే ప్రకారం ముందుకు వెళతామన్నారు. బయ్యారంపై కేంద్రం ప్రకటన చేయలేదన్నారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు చంకలు గుద్దుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని, కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత ప్రజల డబ్బును నష్టం చేయలేమన్నారు.

**బీజేపీకి సానుకూల ఫలితాలు..**

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడుస్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు.

**అసంతృప్తి జ్వాలలు..**

బీఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకి వచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు, హామీలు అమలు చేయడంలో, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో హస్తం పూర్తి వైఫల్యం చెందింది. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా, కాంగ్రెస్ ఏడాదిలోనే అసంతృప్తి సెగలు తగుతున్నాయి.

**మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం..**

శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. సభ్యులందరినీ మూకుమ్మడిగా టీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారు. ఈ కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ కు రూపకల్పన చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ లో శాసనసభ చట్టం చేసి పంపిస్తే దానిపైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటిపైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించేవారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్ధతునిస్తున్నారు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**బీజేపీ విజయం..**

సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని అన్నారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో విజయం సాధిస్తామన్నారు.

**నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్..**

వందరోజుల్లో ఆరుగ్యారంటీ అమలు సంవత్సరం పూర్తి అయినా కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. రైతాంగ, నిరుద్యోగులు, విద్యారంగం ఏ ఒక్కటి అమలు చేయలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ప్రతీ వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**ఢిల్లీ పర్యటనలో మర్మం ఏమీ లేదు.. బీజేపీపై విమర్శలు తప్పా..**

ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు అనేకమంది సీఎంలను, మంత్రులను చూశారని, పోలీసు నిర్భంధాలను, తూటాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

**హామీలపై నిలదీస్తాం..**

శాసనమండలిలో అడుగడుగునా కాంగ్రెస్ హామీలను నిలదీస్తాం, ప్రశ్నిస్తామని ఇప్పటివరకు ఆ పార్టీకి ఇచ్చిన సమయం ఎప్పటికో పూర్తయి పోయిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల ప్రకటన, ఫీజు రీయింబర్స్ మెంట్, టీచీంగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు ఇవ్వలేని, బోధన కల్పించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. టీచర్లు రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. వేతన సవరణ కమిటీ ఇంతవరకూ ప్రభుత్వం దృష్టిలో ఆలోచించలేదన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి..**

నరేంద్ర మోదీ ప్రభుత్వం డీఏలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పులపైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని, హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఈ ప్రభుత్వాలకు ఒక కార్యాచరణ ప్రణాళిక, రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ప్రజల కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో దయనీయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీజేపీ ఉపాధ్యాయులకు, పట్టభద్రుకు, ప్రజలకు అండగా ఉండాలనే మూడు స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పట్టింపు, సానుభూతి, అండగా ఉండే శక్తి ఉందని అందుకే తాము పోటీలో ఉన్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ వేసిన సర్వేకు ఆమోదం తెలిపారా? అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

## కుల గణన రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి


**- అదనపు కలెక్టర్ సంధ్యారాణి**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**

తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసుకో లేదో అటువంటి వారి కోసం మరోసారి నిర్వహిస్తున్న సర్వేను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, కరీమాబాద్ మీ సేవా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి ఆయా కేంద్రాల్లో రీ సర్వేలో నమోదు వివరాల తీరును, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం నుంచి ఫిబ్రవరి 28 వరకు సర్వేను నిర్వహిస్తారని, ఇప్పటి వరకు కుల గణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే సర్వేలో నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవడానికి వరంగల్ నగర వ్యాప్తంగా 3 ప్రజా పాలన సేవా కేంద్రాలైన పోచమ్మ మైదాన్ ఈ–సేవా కేంద్రం, కాశీబుగ్గ సర్కిల్ ఆఫీస్ కేంద్రం, కరీమాబాద్ ఈ సేవా కేంద్రంలలో, నర్సంపేట తహసిల్ కార్యాలయంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిడబ్ల్యూఎంసీ వరంగల్ పరిధి లోని అన్ని వార్డులలో, నర్సంపేట మునిసిపల్ వార్డుల్లో స్వచ్ఛ ఆటోల, టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ఆయా వార్డులలో ఇంకను కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారిని ప్రోత్సహించాలని సంధ్యారాణి అధికారులకు సూచించారు. లేదా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040–211111111 కి ఫోన్ చేసి కూడా నమోదు చేయవచ్చని, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. లేదా ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా ప్రభుత్వ సర్వే సైట్ లో నింపి మరియు సంతకం చేసి దగ్గరలో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలలో ఇవ్వవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదనవు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బల్దియా రెవిన్యూ అధికారి షాజాదిబేగం, పర్యవేక్షకులు హబీబుద్దిన్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రలో కోటగుళ్లను సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16:**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండి లింగంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజ్ఞానవిహారాయాత్రలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. ఆలయ విశిష్టతను శిల్ప సౌందర్య గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ యాత్రలో పాఠశాల హెచ్ఎం రాజు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, సుజాత, శివకుమార్, రూప, నవ్య, రేణుక, పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ పెయింటింగ్ యూనియన్ ఆర్థిక సాయం

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16 :**

గణపురం లక్ష్మీనరసింహస్వామి పెయింటింగ్ యూనియన్ మాజీ కోశాధికారి ఎస్కే రబ్బాని ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది తిరిగి ఆరోగ్య పరిస్థితి మెరుగవడంతో తిరిగి గణపురం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా తనతో టిపని చేసిన యూనియన్ సభ్యులు తమ వంతు సహాయంగా ఎస్.కె రబ్బాని కి ఆర్థిక సహాయంగా లక్ష్మి నరసింహ పెయింటింగ్ యూనియన్ సభ్యులు తమ వంతు సహాయం పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధి పనులకు 30 వేల విరాళం.

**- ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, ,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అది వారంరాయపర్తి మండలం గణేష్ కుంట తండా లో త్వరలో జరుగనున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగాస్థానిక నాయకులు, గ్రామస్తులు వినతి మేరకు ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధి పనులకు 30,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు. పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బి. ఆర్. ఎస్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్ గణేష్ కుంట గ్రామం మునవత్ రవి నాయక్, మూన్య, లచ్చిరాం, నర్సింహ, వెంక టేష్, వెంకన్న, ప్రకాష్, కాలు నాయక్, నరేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. 2

## బాధిత కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

**- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం మైలారంలి గ్రామంలో బైరు సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి , ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్ తదితరులు పాల్గొన్నారు. 3

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భూమి పూజ



**రాయపర్తి,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అది వారంరాయపర్తి మండలం మైలారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల వినతి మేరకు వారి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇటీవల హామీ ఇచ్చిన మేరకు అది వారం ఎస్. అర్. అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించినఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బైరు యాకన్న, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, కోలా సంపత్ముదిరాజ్ సంఘము పెద్ద మనిషి బోయిని కొమురయ్య, సర్పంచ్ బోయిని కుమార్, ఈర్ల మల్లయ్య, నాయకులు కనుకుట్ల సోమయ్య, బోయిని చిన్న కుమార్, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి

**- తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్ జెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):**
కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ తోపాటు యూనియన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఆదివారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని టీఎస్ జెయు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి అక్రిడిటేషన్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతే కాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాయితీ పాసులను పునర్ ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. 8

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి

**- ఏబిసిడి వర్గీకరణ చేయాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య**



**మరిపెడ,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యా ఉద్యోగాల్లో ఉన్న విధంగా రిజర్వేషన్లు ఏ బి సి డి వర్గీకరణ చేసి అన్ని తగుతుల వారికి అవకాశం కల్పించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో సిపిఎం శాఖ సమావేశం అల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షుడు జరిగింది. ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలు ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమగ్ర కుల గణన చేపట్టింది దీని ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని సేవా సంచార అల్ప సంఖ్యాక వృత్తిదారులు 100కు పైగా ఆయా తరగతుల ప్రజలు వార్డు మెంబర్ సర్పంచ్ కార్పొరేటర్ కౌన్సిలర్ ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి జిల్లా పరిషత్ చైర్మన్ ప్రయోజనం పొందలేకపోతున్నారు అనేక సంవత్సరాలుగా స్థానిక బీసీ రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని తరగతుల ప్రజలు డిమాండ్ చేసిన పరిష్కరించకుండానే ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి ఎన్నికల లోనైనా వర్గీకరణ చేసి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,మండల నాయకులు బాణాల రాజన్న,కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్,శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్,గ్రామ నాయకులు యామిని నారాయణ ,వడ్డకొండ ఉప్పలయ్య, బయ్య సురేష్,బింగి మహేష్,గంధసిరి మహేష్,బయ్య ప్రమీల,కందాల విజయ గంధసిరి,ప్రియాంక పాల్గొన్నారు.

# ఆర్డిఎఫ్ కళాశాలలో వీడ్కోలు సమావేశం






**పర్వతగిరి, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:**
పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆదివారం రోజు వనిత అచ్యుతాపాయ్ విద్యాలయ జనరల్ అండ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు తమ రెండు సంవత్స రాల కాలంలో జరిగిన విషయాలను నెమరు వేసుకుంటూ వారి అనుభవాలను మొదటి సంవత్సరం విద్యార్థు లతో పంచుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల కు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రిన్సిపల్ ఏ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాట్లాడుతూ ఇకముందు మీరు వెళ్లే కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యను పొందాలని కోరారు. ఈ సందర్భంగా నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. వైస్ ప్రిన్సిపల్ రాజు, సుధాకర్, సైదులు, సంతోష్, శ్రీనివాస్, జయశంకర్, హైమావతి, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఎర్రబెల్లికి లేదు



## ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు

**రాయపర్తి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా పూర్తి మెజార్టీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన మ న్నారు. ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టిడిపి పార్టీని మోసం చేసి తన కుల బంధువులైన అనాటి టి.ఆర్.ఎస్ పార్టీ ఎల్పీలో టిడిపి ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మోసం, కుట్రలు, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల అభిమానం చూరగోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాధారమైన ఆరోపణలు, బదనాం చేయాలని చూస్తే సహించేది లేదంటూ హెచ్చరిఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు ,పదవులకు కక్కుర్తి పడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మోసం చేసిన దయాకరావు ది నేరచరిత్ర అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాజకీయాలలో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడని వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబుతెలిపారు.

# ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టలి.

## - బి.ఆర్.ఎస్ నాయకులు




**రాయపర్తి, ఫిబ్రవరి 16 ,(ప్రజాజ్యోతి):** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయాలని మండలం టిఆర్ఎస్ నాయకులు అన్నారు.. ఆదివారంరాయపర్తి బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూఇటీవల మైలారం లో జరిగిన దుర్గమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రశాంతంగా ర్యాలీగా వస్తున్నా సందర్భంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎమ్మెల్యే వస్తుంది అని మీరు పక్కకు జరుగండీ అని వాళ్లు మా ర్యాలీని అపి మా మీద దాడి కి దిగింది వాళ్ళుఅయిన ఎమ్మెల్యే కావాల నిమా బి.ఆర్ .ఎస్ పార్టీ కార్యకర్తల మీద అక్రమంగా కేసులు పెట్టించారు. అయినప్పటికి చివరకు న్యాయం గెలిచి, కోర్ట్ లో బెయిల్ మంజూరు అయి కార్యకర్తలు బయటకు వచ్చారు. ఇప్పటికి అయినా ఎమ్మెల్యే రాజకీయాలు పక్కకు పెట్టి అభివృద్ధి పనుల మీద ద్రుష్టి పెట్టండి అని అన్నారు. ఎస్.అర్.అర్ .ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్లి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, గజవెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, ఎండీ అక్బర్, కొమ్ము రాజు, చెడుపాక కుమార్, ఉబ్బని సింహాద్రి, జగన్, మైస వెంకటేశం, ఐత రవి, పిరని రాజు, చేడుపాక ఎల్లయ్య, జంగిలి నరేష్ పాల్గొన్నారు.

## పలు వేడుకలలో పాల్గొని వధూవరులను,చిన్నారులను ఆశీర్వదించారు



**కొత్తగూడ ఫిబ్రవరి 16 ,(ప్రజాజ్యోతి):** మండలంలోని సాదిరెడ్డిపల్లికి చెందిన జిట్టబోయిన పిచ్చమ్మ- సారయ్య వారి ఏకైక పుత్రుడు బాలకృష్ణ యాదవ్ వివాహం శాలినితో జరిగిన వివాహ వేడుకల్లో మరియు వట్టం ఈశ్వరమ్మ అశోక్ దంపతులకు చెందిన సంజన వర్షన లకు ఓని అలంకరణ శుభ: కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను... తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శివల్లెపు రంజిత్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీనోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ పులుస సరోజన పాపయ్య మాజీ సర్పంచ్ కత్తుల వెంకన్న గ్రామ కమిటీ అధ్యక్షుడుకందుల సందీప్ పార్టీ ఎన్ రోలర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్

# పంప్ హౌస్ మోటార్లు బందు చేయాలి, రైతుల ఆందోళన



**శాయంపేట ఫిబ్రవరి 16 ,(ప్రజాజ్యోతి):** మండలంలోని జోగంపల్లి శివారులో ఉన్న చలివాగు ప్రాజెక్టు దేవాదుల పంప్ హౌస్ మోటార్లు బందు చేయాలని రైతులు నిరసనకు దిగారు. దేవాదుల పంప్ హౌస్ నుంచి ధర్మసాగర్ కు నిరంతరం నీళ్లు పంపిణీ చేస్తున్నారని దీంతో చలివాగులో ఉన్న వాటర్ అడుగంటి పోతున్నాయని రైతులు ఆందోళన చేపట్టారు. చలివాగు ప్రాజెక్టుకు చుట్టుప క్కల ఉన్న పత్తిపాక హుస్సేన్ పల్లి, మైలారం, వసంతాపూర్, తదితర గ్రామాల రైతులు జోగంపల్లి పంప్ హౌస్ వద్దకు చేరుకొని దేవాదుల మోటార్లను ఆఫ్ చేయా లని నిరసన తెలిపారు. రైతులు మాట్లాడుతూ భీమ్ ఘనపూర్ నుంచి ఒక మోటార్ తో చలివాగు లోకి నీటిని మళ్లిస్తున్నారు. అలాగే ఒక మోటారుతో ధర్మసాగర్ కు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే ధర్మసాగర్ కు ఎక్కువ మొత్తంలో నీళ్లు పంపింగ్ చేస్తున్నట్లు రైతులు ఆరోపించారు. దీంతో చలివాగు పరిస ప్రాంతాల్లో సైపన్ల ద్వారా సాగవుతున్న వంద లాది ఎకరాలకు నీరు అందని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. పరిస్థితి ఇలాగే ఉంటే బ్యాక్ వాటర్ మొత్తం అడుగంటి పోతుందని దీంతో మొక్కజొన్న, వరి పంటలు ఎండి పోతాయని వాపోయారు. అధికారులు స్పందించి మోటార్లు బం ద్ చేయాలని డిమాండ్ చేశారు. పంప్ హౌస్ అధికారులు పై అధికారులకు తెలియజేస్తామని రైతులకు చెప్పడంతో నిరసన విరమించుకున్నా రు పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజుపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**మంగపేట, ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి ):** రాజుపేట జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో 2006-2007 సంవత్సరం లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా 18 సంవత్సరాల తర్వాత కలుసుకొని స్నేహితులు తమ జ్ఞాపకాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మాట్లాడుతు భావోద్వేగాలకు లోనయ్యారు. తదనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉపేందర్, జ్యోతి, లక్ష్మణ్, మైప. శంకర్, భద్రయ్య, రవీందర్, నారాయణ్, రాజ మల్లయ్య, ప్రభాకర్, అశోక్, అంజి రెడ్డి, రంగ నాథ స్వామీ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు. 15

## ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న బ్రహ్మశ్రీ నిశాంత్ శర్మ



**నర్సంపేటఫిబ్రవరి16(ప్రజా జ్యోతి ):** నర్సంపేట పట్టణానికి చెందిన శ్రీమాతంగి రాజశ్యామల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డ్స్ ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది. ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద ఐకాన్ అవార్డ్స్ ప్రధానోత్సవం లో భాగంగా బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ ని శాలువాతో సత్కరించి అందజేయడం జరిగింది. నిశాంత్ శర్మ మాట్లాడుతూ మాత శ్రీ మాతంగి రాజ శ్యామల పంచాయతన దేవాలయంలో సేవలు చేయడంతో పాటు హైందవ ధర్మాన్ని కాపాడే అవకాశం కల్పించడం నా పూర్వజన్మ సుకృతమని అని అన్నారు. 27

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**చిట్యాలఫిబ్రవరి16(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2010-2011పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. కుటుంబ భాధ్యతలను మోస్తూ ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయ్యంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను మెమోంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. 14 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారంగపాణి, వెంకటేశ్వర్లు, రఘు, కుమార్ పూర్వ విద్యార్థులు మైదం శ్రీకాంత్, గుండా సురేష్, గడ్డం వెంకటేష్, నయీమ్ పాష, నాగరాణి, మండ సంధ్య, కాంపెల్లి శిరీష,ఆమనీ,కొప్పుల మౌనికలు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):**
. ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ముల్కనూర్ సహకార సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. మండలంలోని ముల్కనూర్ శనివారం అంగడి బజార్ లో నూతనంగా నిర్మించిన అంచూరి ఏ/సి కన్వెన్షన్ ను హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ఏసీ కన్వెన్షన్ ను అందుబాటులోకి తేవడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంచూరి కుటుంబ సభ్యులు, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, రాజిరెడ్డి, మాడుగుల గోపి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, వెంకట్రాజం, అప్పని పద్మ, ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు. 34

## నూతన వధు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ఆత్మకూరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
నూతన వధు వరులను ఆశీర్వదించిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో విలాసాగరపు రవి కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు. తిరుమలగిరి గ్రామంలో గడ్డి ఐలయ్య కుమారుని వివాహానికి ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ దామెరలో హాజరై ఆశీర్వదించినారు. నాగయ్య పల్లె గ్రామంలో కొన్నే విజేందర్ గృహము లో సత్యనారాయణ వ్రతానికి హాజరైనారు. ఎమ్మెల్యే గారితో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సమన్వయ కమిటీ మెంబర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. 32

## వరికెలకు ఘన సన్మానం



**పరకాల, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
ఆకాశవాణి వరంగల్ కేంద్రం లో కిసాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, వివిధ పంటలు పండిస్తూ, అధిక దిగుబడి సాధిస్తున్న ఆదర్శ రైతు వరికెల కిషన్ రావుకు ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రామ్ హెడ్ ఇల్లందుల రవికుమార్, వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారులు కే. అనురాధ, ప్రధాన శాస్త్రవేత్త దిలీప్ కుమార్, జి డబ్ల్యు ఎం సి ఉద్యానవన శాఖ అధికారి రమేష్ లు మేమంటో , ప్రశంసా పత్రం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రామ్ హెడ్ ఇల్లందుల రవికుమార్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేయడమే కాకుండా వరి,పత్తి,మిర్చి, మొక్కజొన్న వంటి పంటల్లో అధిక దిగుబడి సాధించినందుకు గాను ఈ సన్మానం చేస్తున్నామని అన్నారు. వరికెల కిషన్ రావు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారితో పాటు వరికెల కిషన్ రావు కు బంధువులు, మిత్రులు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలన లో చాలా నష్టానికి గురైందని అన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నామని తెలిపారు. రేపు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజక వర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని, సాధ్యమైన ంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరేలకు ఓ బి సి సాధనకు కృషి చేయండి..

### ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకన్న...



**ఎల్కతురి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):**
ఆరె కులస్తులకు ఓబీసీ సర్టిఫికెట్ సాధనకు ఆరె సంక్షేమ సంఘ నేతలు కృషి చేయాలని, ఢిల్లీలోని మకాం వేసి సర్టిఫికెట్ సాధించిన తర్వాతే తెలంగాణకు రావాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న అన్నారు. ఆదివారం ఆయన ఎల్కతుర్తి మండల పరిధిలోని దామెర గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణకు హాజరై మాట్లాడారు. విగ్రహ కమిటీ చైర్మన్ మోరే బాబురావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ ఆవిష్కరణ చేసుకొని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, విగ్రహావిష్కరణకు శ్రమించిన దామెర గ్రామ విగ్రహ కమిటీ, ఆరె సంక్షేమ సంఘ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. ఆరె కులస్తులతో పాటు అందరికీ ఆరాధ్యుడైన శివాజీ మహరాజ్ స్ఫూర్తిని అందరూ తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆరె కులస్తులకు సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడు తూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అద్భుతమైన శివాజీ విగ్రహాన్ని దామెరలో ఆవిష్కరించిన ఆరె సంఘం కమిటీ వారిని అభినందించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమ హీరోగా ఛత్రపతి శివాజీని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. సినీ హీరోల కంటే కూడా శివాజీ మహరాజ్‌నే తమ నాయకుడిగా పిల్లలు భావిస్తున్నారని చెప్పారు. శివాజీ పుట్టిన కులంలో జన్మించిన ఆరె కులస్తులు అదృష్టవంతులని వెల్లడించారు. అయితే, ఛత్రపతి శివాజీ మహరాజ్ ఒక్క ఆరె కులానికి చెందిన నాయకుడు మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ, ఆరె సంక్షేమ సంఘం ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు, సంఘ ఉపాధ్యక్షుడు జెండా రాజేశ్, మండల గౌరవ అధ్యక్షులు సుఖినే సంతాజి, జిల్లా నాయకులు సుక్కినే సుధాకర్ రావు, తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే ,భాస్కర్, కిషన్ రావు, సాంబరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కదమ్ రాజు, కోశాధికారి వరికల కృష్ణ, వరికెల దామోదర్, ఇరువాల మల్లయ్య, మోరే రవీందర్, మురాళ్ళ శ్రీనివాస్, మోరే బాబురావు, సోలంకి శ్రవణ్ కుమార్, కరట్లపల్లి రమేష్, నగేష్, శ్రీనివాస్, కిషన్ రావు, రాజు, రవీందర్, అశోక్, నరసింగం తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టం అంచనా వేయరు.. నష్ట పరిహారం ఇవ్వరు..

**- క్రషర్ తో అవస్థలు పడుతున్న రైతులు**



**దామెర, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
పంట నష్టం అంచనా వేయరు.. నష్ట పరిహారం ఇవ్వరు.. అంటూ క్రషర్ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దామెర మండలంలోని పసరగొండ గ్రామ శివారును ఆనుకొని ఉన్న శ్రీ సాయి స్టోన్ క్రషర్ యజమానితో బాధిత రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీ సాయి స్టోన్ క్రషర్ నుండి వెలువడుతున్న దుమ్ము, దూళి కారణంగా రైతులకు సంబంధించిన వ్యవసాయ పంటలు నష్ట పోతున్నట్టు వారు తెలిపారు. బాధిత రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోగా.. మీ వ్యవసాయ భూములకు నడిచే బాటలేదు.. అంటూ క్రషర్ యజమాని ప్రభుత్వ భూమిలో గేటు ఏర్పాటు చేసి తాళం వేసినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేస్తామంటే అక్రమ కేసులు బనాయిస్తా.. అంటూ క్రషర్ యజమాని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు రైతులు తెలిపారు. శ్రీ సాయి స్టోన్ క్రషర్ ను ఆనుకొని ఉన్న బుడుగు కుంట, బొగ్గుల కుంట రెండు కుంటలను ఆక్రమించుకొని తన పార్కింగ్ కోసం వాడుకుంటున్నట్లు వారు ఆరోపించారు. మండల స్థాయిలో ఉన్న అధికారులు తమ బాధలు తీర్చాలని వారు కోరారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. కబ్జాకు గురైన కుంటలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మంద దేవేందర్, మంద రమేష్, మెడిపెల్లి సమ్మయ్య, దూలం రమేష్, దూలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి మాతృమూర్తి కి మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



**నర్సంపేట ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమదేవి, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి జయశ్రీ అనారోగ్యంతో ఆదివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జయశ్రీ పార్తీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. జయశ్రీ కుటుంబ సభ్యులు రాణి రుద్రమదేవి, డాక్టర్స్ గౌతమి, ప్రతాపరెడ్డి లను పరామర్శించడం జరిగింది. గౌడ సంఘం నాయకులు సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్, ఆరెల్లి వేణు గౌడ్, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, చుక్క అనిల్ గౌడ్ జూలూరి మణిదీప్ గౌడ్, వేణు గౌడ్, సదానందం గౌడ్, వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**దామెర, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ గారు సూచించారు. ఆదివారం దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సంరక్షణ సేవలు మెరుగ్గా అందించడం ద్వారా ప్రజలకు వైద్య పరమైన ఖర్చులను తగ్గించవచ్చునని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సి లోని ల్యాబ్ ఫార్మసీ వ్యాక్సిన్ స్టోర్, ఆయుష్, ఎన్ సి డి మరియు ఇతర విభాగాలను పరిశీలించి, తగిన సూచనలు చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో ఆశాలు , ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు ప్రజలకు వివిధ ఆరోగ్య అంశాల పట్ల అవగాహన కలిగించడం తగిన జాగ్రత్తలను తెలియజేయడం అలాగే అవసరమైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం వలన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలకు వెళ్లకుండా కాపాడవచ్చునన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో 12 రకాల వైద్య సేవలు అంటే గర్భిణీ నుండి ప్రసవ మరియు ప్రసవానంతర సేవలు అందించడం శిశు ఆరోగ్య సేవలు , యుక్త వయసులో ఉన్న వారికి ,వయోవృద్ధుల సేవలు,మానసిక ఆరోగ్య సేవలు, సరిగ్గా అందించాలన్నారు. పిహెచ్సి లోని లోని వివిధ సిబ్బంది క్షేత్రస్థాయిలో వారు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారుసూపర్వైజర్ మరియు వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి తగినటువంటి మెలకువలను ఎప్పటికప్పుడు నేర్పించాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క విధులు నిర్వర్తించాలన్నారు.. టీబీ,లెప్రసీ మరియు ఎన్సిడి కార్యక్రమంలో గుర్తించినటువంటి వారికి తగిన చికిత్స అందించడంతోపాటు ఫాలో అప్ సేవలు కూడా ముఖ్యమన్నారు. మారుతున్న జీవన విధానం వల్ల రోజుకు బిపి,షుగర్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవు తున్నాయని, ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు ద్వారా వీరిని గుర్తించి తగిన చికిత్స అందించాలని అలాగే ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, పిఓడిటిటి డాక్టర్ కే లలితాదేవి ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు ,డాక్టర్ ఇస్తే దార్అహ్మద్ , డాక్టర్ మంజుల, వైద్యాధికారి డాక్టర్ మహేంద్ర, డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, సిహెచ్ ఎన్ లీల , సూపర్వైజర్ శ్రీకాంత్, భాగ్యలక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా..

– చల్లా ధర్మారెడ్డి



**దామెర, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
కార్యకర్తలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తాత కొమురయ్యని ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరకాల నియోజక వర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరి పై ఉండాలని కోరారు. వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం,



**శాయంపేట ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన దూలం రమేష్ ఆదివారం అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపెల్లి రఘుపతి రెడ్డి మృతుడి ఇంటి వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 10 ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట గ్రామ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి, మోరే రాజయ్య, గంగిడి సుధాకర్ రెడ్డి, మోరే శీను, పోలేపల్లి అశోక్, కూరాకుల రాజు, కూరాకుల సంతోష్, బత్తిని కుమారస్వామి, భయగాని రాజు, మూలగండ్ల సందీప్ రెడ్డి, సామంతుల సురేష్, కోసారి కట్టయ్య, భయ్యగాని సాంబయ్య, గోగుల రాజిరెడ్డి, మాదం కుమార్ స్వామి, చిలకల రవి, భయగాని విక్రం, భయగాని భరత్, మాదారి అభిలాష్, మాదారాపు కిరణ్, మాదారపు సారయ్య, మాదారపు రవి, మాదారపు చిరంజీవి ఉన్నారు.

## ఎస్ఆర్ఎఫ్ మాథ్స్ సైన్స్ ఒలంపియాడ్ లలో డిస్నీల్యాండ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**దామెర, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
కాకతీయ యూనివర్సిటీలో 15-2-25 న జరిగిన ఎస్ఆర్ఎఫ్ సైన్స్ అండ్ మ్యాథ్స్ ఒలంపియాడ్ బహుమతుల ప్రధానోత్సవం లో డిస్నీలాండ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు ఎడ్డె సాయి శ్రీరామ్ 8వ తరగతి , జాడి కేశవ ఆరవ ర్యాంకు 8వ తరగతి అలాగే జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకులు నలుగురు (4) మద్దూరి శ్రీశాంత్ (10),కోరే ప్రమోద్ సాయి (9),అజ్మీర వినయ్ (8), ఎండీ రెహాన్ (8) పొందినారు. అలాగే జిల్లా స్థాయి కన్సొలేషన్ బహుమతులు బి. మధు శ్రీ (9), పెరుగు ఆరుష్(7), సుంకరి ప్రనోజ్ (9), ఎం. నితిన్ (8), బి. సుశాంత్ (7), ఎ. సాయితేజ (7), ఇ. బిందు (6), ఎం. సాయి హర్ష(6), పి. శ్రీనందన్ రెడ్డి (10) గెలుచుకోవడం పట్ల పాఠశాల ముఖ్య సలహాదారులు శ్రీ దయ్యాల మల్లయ్య, శ్రీ దయ్యాల సదయ్య, శ్రీ బాలుగు లక్ష్మీ నివాసం, డైరెక్టర్లు బాలుగు శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ గార్లు హర్షం వ్యక్తం చేశారు. బహుమతి పొందడానికి కృషిచేసిన మాథ్స్ మరియు సైన్స్ ఉపాధ్యాయులు అక్బర్,పి. వెంకటేష్, వి.నరేష్ , శ్రీకాంత్, రామక్రిష్ణ, శ్రీలత గార్లను పాఠశాల యాజమాన్యం అభినందించింది.



## స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు




**భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
కొన్నేళ్ళ క్రితం మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు ఆర్థిక చేయూతను అందించారు. ఈ సంఘటన భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామానికి చెందిన కాసగోని కిషోర్ కొన్నేళ్ల క్రితం మృతిచెందాడు. కొద్దిరోజుల క్రితం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో విషయం తెలుసుకున్న తమ పదో తరగతి (1998-1999 బ్యాచ్ విద్యార్థులు కిషోర్ కుటుంబాన్ని పరామర్శించి, రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని మృతుడి తల్లికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ, చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ముల్కనూర్ శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్ లో 10 వ, తరగతి వరకు చదివిన అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గూడ కోటేశ్వర్, వీరభద్రం, రాజయ్య, సారయ్య విద్యార్థులు భూపతి విజయ్ కుమార్, రేన రజనీకాంత్, గూడ చంద్రశేఖర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు**




**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రథసారది,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు నేడు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు తెలిపారు. కావున మండల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్య క్షులు ,సొసైటీ డైరెక్టర్ లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ఘణపురం ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని రౌతు స్వర్ణలతాదేవి కిషోర్ దంపతుల కుమార్తె వైష్ణవి దేవిని నూతన వస్త్రాలంకరణ సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ బి న్యూస్ వ్యవస్థాపకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు రేపాక రాజేందర్, రావి నరసింహారెడ్డి, ఎండి చోటి మియా, విడిదినేని అశోక్, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, మోటపోతుల శివ శంకర్ గౌడ్, వడ్లకొండ నారాయణ గౌడ్, సుంకరి సుధాకర్ రెడ్డి,కొయ్యల శంకర్,పోశాల మ హేష్ ఓదాకర్, న్నారు.

## విజ్ఞాన విహారయాత్రలో కోటగుళ్లను సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు



**గణపురం ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** లకాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణ పేశ్వరాలయం కోటగుళ్ళ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండి లింగంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజ్ఞానవిహారాయాత్రలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. ఆలయ విశిష్టతను శిల్ప సౌందర్య గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ యాత్రలో పాఠశాల హెచ్ఎం రాజు మోహన్ రెడ్డి, సుజాత, శివకుమార్, రూప, నవ్య, రేణుక, పాల్గొన్నారు.

# భావన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకోవడమే మా లక్ష్యం.

**కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గన్నారపు రమేష్, పంజాల రమేష్ గౌడ్.**




**నర్సంపేట ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం స్థానిక మేర భవన్ లో దండు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిదులుగా రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసేటువంటి కార్మికుల కోసం కార్మికుల చేత కార్మికుల కష్టంతో ఏర్పాటు చేసుకున్న నిధుల ద్వారా నడపబడుతున్నటువంటి కార్మిక శాఖకు కార్మికులే పెద్ద నిధి వారి కష్టం వారి శ్రమే ఆ శాఖలో వస్తున్న నిధులు ,కార్మికులు తమ శ్రమను రక్తంతో నడిపించి అంతస్తులకొద్దీ అందమైన భవనాలు నిర్మిస్తూ, ఆ నిర్మాణాల ద్వారా వస్తున్నటువంటి 1 % సెస్ ద్వారా జమవుతున్న వందల వేల కోట్ల రూపాయల నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను గుర్తించి వారికి కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు కార్మికులకు గుర్తింపు పాసు బుక్ లను కూడా మంజూరు చేయడం జరిగింది ఈ పాసు బుక్ ల ద్వారా నిజమైన కార్మికులు ప్రతిరోజు పని స్థలాల వద్ద మేస్త్రి లేదా యజమాని తో హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ విధంగా 90 రోజులకు పైపడి కార్మికుడు పని దినాలకు హాజరైన కార్మికునికి మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేయవలెనని నిబంధన కూడా యున్నది , ఇటువంటి కార్మికులకు ఒక కార్మిక సంఘాల ధ్రువీకరణ తప్ప ఏ విధమైనటువంటి ప్రభుత్వ ధృవీకరణ ఉండదు కాబట్టి అందునా భవన నిర్మాణ రంగాలలో పనిచేసేటువంటి కూలీలు నూటికి 99 శాతం మంది నిరక్షరాశ్యులు అయి ఉండడం ఉన్న ఒక్క శాతం మందికి కార్మిక శాఖ గురించి, దాని ద్వారా వచ్చే సంక్షేమ పథకాల గురించి అవగాహన లేకపోవడం అవగాహన కల్పించాల్సినటువంటి అధికారులు ఆ యొక్క కార్మికుల అడ్డాల వద్ద అవగాహన కార్యక్రమాలునిర్వహించకపోవడం ,తద్వారా ఈ కార్మిక శాఖ ద్వారా పొందేటువంటి లబ్ధి కి కార్మికులను కాక కార్మికేతరులను (అర్హులు కాని వారు) అందరిని ఈ సంక్షేమ శాఖ నందు సభ్యులుగా నమోదు చేసి , నిబంధనలను తుంగలో తొక్కి, కార్మిక శాఖ ఖజానాను (సంక్షేమ బోర్డు నిధులు ) లూటీ చేయడానికి అనేక విధాలుగా, సంవత్సరాలుగా కార్మిక శాఖలో పనిచేసేటువంటి అధికారులు, ఉద్యోగులు , కొంతమంది వారి వారి సర్కిల్స్ పరిధిలో దళారులను నియమించుకొని అనర్హులైన వారిని కూడా అర్హులుగా చేస్తూ కార్మిక శాఖ గుర్తింపు కార్డులు (లేబర్ కార్డు)మంజూరు చేయడం ద్వారా సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేస్తూ వారికి విడుదల చేయబడేటవంటి నిధుల నుండి కమిషన్ ప్రాతిపదికన దండుకోవడం జరుగుతుంది. ఈ విధానం వల్ల ఎందరో నిజమైన కార్మికులు నష్ట పోతున్నారని అన్నారు. ఈ సంక్షేమ శాఖ ద్వారా కార్మికులకు రావలసిన విద్య ప్రోత్సాహకం, క్రీడా ప్రోత్సాహకం, సాంకేతిక నైపుణ్యాల ప్రోత్సాహకం, వృత్తి నైపుణ్యాల ప్రోత్సాహకం, ఉపాది కల్పన వంటి పథకాలు కొల్పోతున్నారని అన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ మీయాపురం మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన కార్మికులకి లేదా ప్రమాదాల్లో అంగవైకల్యం చెందిన కార్మికులకి అందించాల్సినటువంటి పెన్షన్ అనేటువంటిది ఒకటి ఉన్నదని కూడా కార్మికులకు తెలవని పరిస్థితులలో వారు పూర్తిస్థాయిలో కార్మిక సంక్షేమ ఫలాలను పొందలేకపోతున్నారు, కారణం పైన పేర్కొన్న విధంగా వారు నిరక్షరాశ్యులు అయి ఉండడం ఉన్న కొద్దిపాటి మంది విద్యావంతులు ఆ శాఖపై పూర్తి అవగాహన లేకపోవడం ఈ అవకతవకలకు పూర్తి ఆస్కారం ఇచ్చినట్లు అవుతుంది .ఇటువంటి పరిస్థితుల్లో కార్మిక పక్షాన నిలబడి సంక్షేమ బోర్డు కాపాడుకొని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు అయ్యేలా చూడటమే మా ప్రధాన కర్తవ్యం అన్నారు ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక జిల్లా సమితి సభ్యులు ,కడమంచి యాద గిరి,బదరబోయిన యాదగిరి,బొట్ల శ్రీనివాస్, రవి,యోగానంద చారి,నల్లతిగాల కుమార్,పాల్గొన్నారు.

# సొంత నిధులతో కెనాల్ కాలువ మరమ్మతులు

**- ఎండిపోతున్న పంట పొలాలకు సాగునీరు అందించారు**

**- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి గ్రామంలో పంట పొలాలు నీరు అందక ఎండిపోతుండడంతో రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే చొరవ తీసుకొని రైతుల పంట పొలాలకు నీళ్లు అందివ్వడం జరిగింది. ల్యాబర్తి నుంచి పర్వతగిరి మండల పరిధిలోని రావూరు గ్రామ రైతుల పంట పొలాలకు నీళ్లు అందించాలని సదుద్దేశంతో ముందుకొచ్చి తన సొంత నిధులతో కెనాల్ కాల్వను మరమ్మత్తులు చేయించి పంట పొలాలకు సాగునీరు పారే విధంగా కృషి చేశారు. నిన్న ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు తిరగ ముందుకే రైతులకు నీళ్ళు అందించే విధంగా కృషి చేసి ఎమ్మెల్యే ఫోన్ లైన్ ద్వారా రైతులతో మాట్లాడి నీళ్లు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే కెనాల్ కాల్వ పిల్ల కాలువల ద్వారా పంట పొలాలు,గ్రామాల చెరువులకు నీళ్లు అందిచినందుకు రైతులు గ్రామ ప్రజలందరూ ఎమ్మెల్యే నాగరాజు కి అధికారులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతులకు ఏ సమస్య ఉన్నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్యను తెలియజేస్తే సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**తొర్రూరు, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):** దేశవ్యాప్తంగా వివిధ వస్తువులను ఎగుమతులు దిగుమతులు చేస్తూ ప్రజల అవసరాలు తీర్చుతున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమైనారని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలంగాణ ప్రగతిశీల హమాలి వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య అన్నారు. ఫిబ్రవరి 21న ఖమ్మం పట్టణంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలి వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆదివారం తొర్రూరులో రిక్షా హామాలి వర్కర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూని యన్ అధ్యక్షులు మంగళపెల్లి సాయిలు అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ హమాలీలకు ఎదురవుతున్న సమస్య లను పరిష్కరించి వారందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్ల సందర్భంలో రకరకాల హామీలు ఇస్తున్న కాంగ్రె స్, బిజెపి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నీ చెత్తబుట్ట పాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఇల్లు లేని నిరు పేదలైన హమాలీలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాల సమగ్ర ఉపాధి కల్పన పథకం చట్టాన్ని తీసుకురావ డంలో పాలకులు విఫలమైనారని ఆరోపించారు. దేశవ్యాప్తం గా అనేక వస్తువులు ప్రజల అవసరాలు తీర్చడానికి హమాలీల కష్టము శ్రమ ద్వారానే సాధ్యమవుతు ందని అలాంటి వారి సమస్యలను పరిష్కరించడంలో విఫల మైన పాలకులపై పోరాటాలను తీవ్రతరం చేయనున్నామని తెలిపారు. ఈనెల 21న ఖమ్మం పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన కేంద్రం లో జరుగు రాష్ట్ర 3వ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కార్మిక ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహాసభలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక ఉద్యమాలను పోరాటాలను రూపకల్పన చేయనున్నామని అన్నారు. హమాలీ కార్మికులు ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. యూనియన్ ఉపాధ్యక్షుడు యాకయ్య, కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య,చంద్రయ్య,శ్రీనివాస్ విజయ్,సోమయ్య,శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల ముందు బంధువుల బైఠాయింపు







ఆశ్రమ పాఠశాల ముందు ఆదివాసీ నాయకులు, బంధువులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆదివాసీ నాయకుడు ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు అసౌకర్యాలు కల్పిస్తూ వారి అనారోగ్యానికి కారణం అవుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను సరిగ్గా పట్టించుకోవడంలేదని, విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం పెట్టకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నారని, పాఠశాలలో పనిచేస్తున్న హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థి జ్వరంతో చనిపోతే కనీసం స్పందించని ఐటీడీఏ అధికారులు, విద్యాశాఖ అధికారుల తీరుపై ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సభ్యులు రాచర్ల బాలరాజు**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):**
ఈనెల 20వ తేదీన న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు తెలంగాణలో ప్రజాసామిక వాతావరణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో, ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో, అమలు చేస్తామని ప్రకటించి 14 నెలలు దాటినా అమలులోకి రాలేదని ఆయన అన్నారు.రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12,000 కి కుదించిందని అర్హులైన అందరికీ ఇల్లు కట్టిస్తామని చెప్పి ఇప్పుడు అధికార పార్టీ పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు అధికార పార్టీ నాయకులతో కూడిన కమిటీ ఇండ్ల మంజూరు ఖరారు చేస్తుందని చెప్పడం హాస్యాస్పదమని వారన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు ఇస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. చేయూత పెన్షన్ పథకం 4000 గా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 మరియు 500 కే వంటగ్యాస్ సిలిండర్ అందించాలని అన్ని రకాల ధాన్యానికి క్వింటాల్కు 500 బోనస్ ఇవ్వాలని గత 40 సంవత్సరాలుగా ఫారెస్ట్ ప్రాంతాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని ఇవే కాక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన అందిస్తామని వాగ్దానం చేసింది కానీ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను మేధావుల విప్లవ సంస్థల నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని బూటకపు ఎన్కౌంటర్లు ఆపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటలకు సుందరయ్య పార్కు నుండి ఇందిరా పార్క్ వరకు ప్రజా ప్రదర్శన ఉంటుందని అనంతరం ధర్నా చౌక్ లో బహిరంగ సభ జరుగుతుందని కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వివిధ వర్గాల ప్రజలను ఆయన కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**రాయపర్తి,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):**



రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన మంద పద్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి.**
రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంతుల మల్లయ్య కుమారుడు రాజశేఖర్ - పల్లవి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మధుకర్ రెడ్డి, రంగారెడ్డి మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయికి వివాహము ఆర్థిక సహాయం

**- ఎస్.అర్ ఆర్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంనిరుపేద కుటుంబనికి చెందిన అమ్మాయి వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఎస్సీ కాలనీ లో నిరుపేద కుటుంబనికి చెందిన లింగాల కొమురయ్య కుమార్తె వివాహం త్వరలో జరుగనున్న సందర్భంగా వారికీ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి, ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి ఫిబ్రవరి 16 ,(ప్రజాజ్యోతి):**
నియోజవర్గంలోని పలు గ్రామాలల్లో, వివాహ వేడుకల మందిరాలల్లో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను, ఆశీర్వదించారు గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో కొడారి మల్లయ్య గారి కుమారుడు మహేష్ యాదవ్ శ్యామల రిసెప్షన్ వేడుకలో పాల్గొ న్నారు. గణపురం మండల కేంద్రంలో జరిగిన పాశికంటి వెంకన్న గారి కుమారుడు భాస్కర్ శృతి రిసెప్షన్ వేడుకలో పాల్గున్నారు. వారివెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు భువన సుందర్ కాల్వ రాంరెడ్డి పాల్గొన్నారు.

## ఆరేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుకినే సంతాజి ఎంపిక



**– ఎల్కతుర్తి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**
ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుకినే సంతాజిని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ తెలిపారు. ఆదివారం మండలంలోని దామర గ్రామంలో శివాజీ విగ్రహావిష్కరణలో శెట్టిపల్లి శివాజీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఆరె కులానికి ఆరె కులానికి చింతలపల్లి గ్రామానికి చెందిన సుఖిన సంతాజి చేసిన సేవలు ఎనలేనిమని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తించి, ఆయన సేవలు రాష్ట్రానికి అవసరమని, తెలి పారు. సంతాజి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు అధ్యక్షులు శివాజీకి, గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న, ఉపాధ్యక్షులు జెండా రాజేష్, సోమిడీ అంజన్ రావులకు, కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఆరెకుల సంక్షేమానికి కృషి చేస్తానని, ఓబిసి తెచ్చేందు గాను, తన వంతు ప్రయత్నం ఉంటుందన్నారు. సంతాజీ ఎంపిక పట్ల మండల ఆరెకుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేశారు.